సూర్యోపాసన


పూజా విధానములు, సూర్యజన్మవృత్తాంతము,
మాహాత్మ్యమంత్రము

Phone No. : 28112.

'శతాధిక గ్రంథకర్త' 'జ్యోతిషాగమ వాస్తు పండిట్' 'బ్రహ్మశ్రీ'

M. సత్యనారాయణ సిద్ధాంతి

శ్రీ విద్యా జ్యోతిష కేంద్రమ్,
D. No. 1-85-89, మల్లాదివారి వీధి,
నాజర్ పేట, తెనాలి-522 201.



☎ 08644-23037



జనప్రియ పబ్లికేషన్స్,
అగ్నికుల క్షత్రియుల మెయిన్ వీధి-II,
గంగానమ్మపేట, తెనాలి-522 201.

SURYOPAASANA

By : M. Satyanarayana Siddhanty

ముద్రణ : జూలై, 1998.	Edition : July, 1998.
అన్ని హక్కులు : జనప్రియ పబ్లికేషన్స్, తెనాలి-వారివి.	All rights reserved by : Janapriya Publications-Tenali.
వెల : రూ॥ 18-00.	Price : Rs. 18-00.
ముఖ చిత్రము : ఎల్. రమేష్‌బాబు, విజయవాడ-2.	Cover design : L. Ramesh Babu, Vijayawada-2.
ముద్రణ : జనప్రియ ప్రింటర్స్, తెనాలి.	Printed at : Janapriya Printers, Tenali.
ముఖచిత్ర ముద్రణ : దేవీ ఆఫ్-సెట్, విజయవాడ-2.	Cover Printers : Devi Off-set, Vijayawada-2.


ప్రతులకు : *Phone No.* **23037.** *For Copies* :

JANAPRIYA PUBLICATIONS,

Agnikula kshatriyula vari Street-II,

Ganganammapet, TENALI-522 201.

విషయానుక్రమణిక



సుఖ-దుఃఖమయమై, కర్మబద్ధమైన మానవ జీవిత
రాధనము అతి ముఖ్యమైనది. పంచ భూతాత్మకమైన మా
వలయు జీవశక్తి ననుగ్రహించువాడు సూర్యుడు! సూర
పొందుటకు- పెద్దలు వేదోక్త పద్ధతులద్వారా అర్చనా వి
యించి యున్నారు. అందు షడంగోపేతమైన ఉపాసన
నొసంగగలదు. "అర్చన, జపము, ప్రదక్షిణ-నమస్కార
ధ్యానము, నిష్ఠ" అనునవి షడంగములు! ప్రస్తుత
దట్టి షడంగ విధానములను అనగా.... సూర్యదేవుని పూ
ఆవరణ దేవతలు, అష్టాక్షరీ జపవిధి, ఇతర మంత్రములు
స్కార విధి, అర్ఘ్యవిధి, ధ్యానములు, కవచము, నియమ
వానితోబాటుగా.... సూర్యజన్మ వృత్తాంతము, ద్వాదశాది
కాలమునకు, సూర్యునికి గల సంబంధము; సూర్యగమన
రోగహరమైన శాంతి ప్రయోగము, బ్రహ్మస్నాన విధి
మంత్రము మొదలగు అతి ముఖ్య విషయముల ననేక గ్రం
సేకరించి; పాఠకులకు సులభముగా గ్రాహ్యమగు రీతి
చుంటిమి. పూర్వ ప్రచురణయందు లేని ఋగ్వేద త్రిచ వి
నమస్కార పూజావిధి నిందు జేర్చుటకూడా జరిగినది.
యందలి పూజాక్రమములు- వర్ణవివక్షత లేక.... నెల్లరు స్త్రీ
వృద్ధులు సైతము నెట్టి సందియమును లేక నాచరింపవచ్చు
సాధనకు మాత్రము గురువులు యుండుట చాల అవసరము!
పరమైన విషయము లనేకములు బహురహస్యములై యున
మున కీ చిన్ని గ్రంథమును మాత్రమే మీ కందజేయుచునా
విషయము లందఱికీ ఆచరణాత్మకమైనచో.... మా కృ
నేకుల గలదు.

ఓమ్ !

శ్రీ శివాయ గురవే నమః !!

సూర్యోపాసన

షడంగ పూజా విషయములు

ప్రత్యక్ష త్రిమూర్తి స్వరూపుడగు సూర్యభగవానుని ఉపాసించుటకు- మనో నిర్మలత్వము, చిత్తశుద్ధి చాల అవసరము ! ప్రాతఃకాలము నందే మేల్కాంచి, కాలకృత్యములను నిర్వర్తించుకొని; ప్రవాహముల యందుగాని; చెరువులు, కోనేళ్ళు మొదలగు వాటియందుగాని స్నానము గావించి; పరిశుభ్రములైన వస్త్రములను ధరించి, లలాటమునందు తిలకము (బొట్టు)ను పెట్టుకొని, సదాచారయుతులై, నియమ-నిష్ఠలతోడి సూర్య దేవుని ఆరాధింపవలెను. ప్రతిదినము క్రమము తప్పక.... "పూజ, జపము, అర్ఘ్యము, ప్రదక్షిణము, నమస్కారము, స్తోత్రపారాయణము" అను షడంగములను సూర్యప్రీతిగా నెఱవేర్చు మానవులకు- సర్వ కార్యములు నెఱవేఱుటయే గాక.... ఓజస్సు, తేజస్సు, జ్ఞానము, కీర్తి, గౌరవము, ఐశ్వర్యము, ఆయువు, ఆరోగ్యము, భోగ-భాగ్యములు, సుఖ-శాంతులు తప్పక లభించగలవు. దేహారోగ్యమున కీ సూర్యోపాసనను మించినది మరొకటి కానరాదు. కుష్ఠువు, అపస్మారము, పాండువు, క్షయ, హృద్రోగము మొదలగు సమస్త వ్యాధులు పరిహారమై; ఆరోగ్యవంతులగుట అనుభవసిద్ధము ! నేత్రరోగములకు సూర్యారాధనము దివ్యౌషధము !!

పురుషులతోపాటు- స్త్రీలుగూడా ప్రతిదినము సూర్యారాధన మొనర్చవచ్చును. ప్రతిదినము అవకాశము లేనివారు- ప్రతి ఆదివారము నందైననూ ఈ వ్రతమును నెఱవేర్చుచుండుటవలన సత్ఫలితముల నంద

గలరు. సూర్యోపాసకులు ఆదివారములయందు కొన్ని నిం
తప్పక పాటించుట చాల అవసరము ! అవి ఏమన.... "
హారము, 2] మద్యపానము, 3] నూనెను వాడుట, 4] రాత్రి
5] మంచముమీద శయనించుట, 6] స్త్రీ సంపర్కము, 7]
బ్రాహ్మణ-గో-మహిషాన్య దేవతానిందన, 8] పరుల ఇంటి
9] అసత్యము, 10] కోపము" అనునవి పూర్తిగా వద
శుచి, నిర్మలత్వము, శాంతము, దైవధ్యానము, పరోపకారము
యుండవలెను.

సూర్యోపాసన షడంగయుతముగా గలదైననూ....
సులభసాధ్యముగా.... ఎవరికేది (ఆయా విధములలో) ఇష్టమో
నాచరించుటవలన నే దోషము నుండదు. ఐతే.... షడంగల
నర్చించిన విశేషఫలము నందగలరు. ఈ గ్రంథమునందు అన్ని
ములు విపులముగా సులభపద్ధతులలో వ్రాయబడియున్ననూ....
గురుముఖముగా విషయము అన్నియు గ్రహించి, ఆచరించుట ఉ
తమ శక్తికొలది బంగారముతో సూర్య ప్రతిమను చేయించి, త
మందు సూర్యకాంతి ప్రసరించునట్టి - తూర్పు, ఈశాన్య ప్రదేశము
స్థలశుద్ధి గావించి; పన్నెండంగుళములు నలుచదరముగా
మండలము గావించి (ఆకృతి); అందు- బిందువు, త్రికోణము,
ణము, వృత్తద్వయము, అష్టకోణము, వృత్త సహిత ద్వాదశద
పిమ్మట వృత్త చతుష్కము, భూపురముతో కూడిన సూర్యయంత్ర
బియ్యపుపిండిచే లిఖించి లేదా యంత్రముగల రాగిరేకును- ఆ మ
నందుంచి, యంత్రమునకు పైభాగమునందొక రాగిపళ్ళెరము
దాని యందు స్వర్ణ నిర్మితమగు సూర్య ప్రతిమను పెట్టి, ఉ
ఆసనమునందు తూర్పు ముఖముగా స్థిరచిత్తులై కూర్చుని, దీ
గావించి పిమ్మట.... ఈ సూర్యోపాసన ప్రారంభించదగియున్నది.

ప్రతిదినము లేదా ప్రతి ఆదివారము సూర్యార్చనకు కావలసిన ద్రవ్యములను ముందుగా తమవద్ద ఉంచుకోవలెను. పూజ మధ్యలో లేచి వెళ్ళగూడదు. పూజ ప్రారంభమునుండి, చివరి వఱకు - ఇతరులతో మాట్లాడుట; అన్యమనస్కులై యుండుట కూడదు. పూజ మధ్యలో - ఆవులింత, తుమ్ము, అపానవాయువు గలిగినయెడల....ఆచమనము గావించి, ముమ్మారు ప్రాణాయామమును ఆచరించి, గోవింద స్మరణ మొనర్చిన ఆ దోషము శమింపగలదు.

పూజా ద్రవ్యములు :- పసుపు, కుంకుమ, తాంబూలము, ఫలములు, పుష్పములు, మంచిగంధము, ఎఱ్ఱచందనము, బియ్యపుపిండి, నూనె లేదా ఆవు నెయ్యి, వత్తులు, అగ్గిపెట్టె, అగరువత్తులు, కర్పూరము, అక్షతలు, సూర్యప్రతిమ, రాగిపళ్ళెరము, పూజకు రాగిచెంబు, పంచ పాత్ర, అరివేణము, ఉద్ధరిణె, దీపపుకుంది, హారతిపాత్ర, గంట, ఆసనము (అనగా.... జింకచర్మము లేదా దర్భాసనము), జపమాల, మడి వస్త్రములు (పట్టుగుడ్డలు, ధావళి) ఈ మొత్తము సామాగ్రి యంతయు తన కందుబాటునం దుంచుకొని; పూజ కుపక్రమింపవలెను.

సూర్య పూజావిధానము

శ్లో॥ గురుర్బ్రహ్మ గురుర్విష్ణు ర్గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షా త్పరబ్రహ్మ తస్మైః శ్రీగురవే నమః॥

శ్లో॥ సుముఖ శ్చైక దంతశ్చ కపిలో గజకర్ణ కః
లంబోదరశ్చ వికటో విఘ్నరాజో గణాధిపః॥
ధూమ కేతు ర్గణాధ్యక్షః ఫాలచంద్రో గజాననః
వక్రతుండః శూర్పకర్ణో హేరంబ స్కంద పూర్వజః॥
షోడశైతాని నామాని యః పఠే చ్ఛృణుయా దపి
విద్యారంభే వివాహే చ ప్రవేశే నిర్గమే స్తథా
సంగ్రామే స్సర్వకార్యేషు విఘ్న స్తస్య న జాయతే॥

శ్లో॥ భానో భాస్కరః మార్తాండ చండ రశ్మి ర్దివాకర
ప్రసీద పూజ యిష్యామి అనుజ్ఞాం దేహి మే ప్ర

ఆచమనము :- పంచపాత్రలోని నీరు ఉద్ధరిణతో- తన కుడి మధ్యభాగమునందు పోసికొని, ఈ క్రిందిగల కేశవనామముల మొదటి మూడు నామముల నుచ్చరింపుచూ.... లోపలికి పు తరువాతగల నామములను పఠించవలెను.

ఓం కేశవాయ స్వాహా! ఓం నారాయణాయ స్వ ఓం మాధవాయ స్వాహా! (స్త్రీలు చివరగల "స్వాహా" ము మునకు బదులు "నమః" అని చెప్పుకోవలెను.)

ఓం గోవిందాయనమః! ఓం విష్ణవేనమః! ఓం మధుసూద నమః! ఓం త్రివిక్రమాయనమః! ఓం వామనాయనమ శ్రీధరాయనమః! ఓం హృషీకేశాయనమః! ఓం పద్మనా నమః! ఓం దామోదరాయ నమః! ఓం సంకర్షణాయ ఓం వాసుదేవాయ నమః! ఓం ప్రద్యుమ్నాయ నమః! అనిరుద్ధాయ నమః! ఓం పురుషోత్తమాయ నమః! ఓం జాయనమః! ఓం నారసింహాయనమః! ఓం అచ్యుతాయ ఓం జనార్దనాయ నమః ఓం ఉపేంద్రాయ నమః! ఓం హ నమః! ఓం శ్రీకృష్ణాయ నమః! (త్రిరాచమేత్) పూర్వము తిరిగి మూడుమారులు నీరు లోపలికి పుచ్చుకొని, తన కుడిచేతి వ్రేలితో- రెండు పెదవులు తుడుచుకొని, చేతులను కడుగుకొని జలములతో- ముందుగా కుడిచేతి మీద, పిమ్మట ఎడమచేతి మీ ప్రకారమే రెండు పాదములపైన, శిరముపైన, నేత్రములపైన, ము పైన, చెవులపైన, హృదయము పైని వరుసగా చల్లుకొనవలయును. ప్రకారము గావించిన.... శరీరమునకు అంతఃశుద్ధి, బాహ్యశుద్ధి చే పూజించుటకు అర్హు లయ్యెదరు.

ఉత్తిష్ఠంతు, భూతపిశాచాః, ఏతే భూమిభారకాః, ఏ
షా విరోధేన బ్రహ్మకర్మ సమారభే॥

శ్లో॥ అపసర్పంతు యే భూతాః యే భూతా భూమి సంస్థితాః
యే భూతా విఘ్నకర్తారో, తే నశ్యంతి శివాజ్ఞయా॥

పై శ్లోకము నుచ్చరింపుచూ.... అక్షతలను నలుదిశలా చల్ల వలెను. దైవపూజ కంతరాయములైన- భూతగణములు, విఘ్నములు తొలగిపోగలవు.

ప్రాణాయామము :- స్థిరముగా- సుఖాసనమునందు కూర్చొని, శరీర మును వంగనీయక నిట్టనిలువుగానుంచి; కుడిచేతి బొటనవ్రేలు, ఉంగరపు వ్రేలు, చిటికెన వ్రేలు వీటిని కలిపి; ముక్కును పట్టుకొని; కుడి నాసికా రంధ్రమును మూసి, ఎడమ రంధ్రముద్వారా గాలిని- 16 లేదా 20 క్షణముల కాలము లోపలికి పీల్చి, రెండు రంధ్రములను మూసి, తాము ఆ గాలిని లోపల నిలుప గలిగినంత కాలమువఱకునుంచి, తరువాత కుడి నాసికా రంధ్రముద్వారా- నెమ్మదిగా గాలిని వదలి, తిరిగి కుడి నాసికా రంధ్రముద్వారా- వాయువును పూరించి, ఎడమ రంధ్రముద్వారా వదలవలెను. ఈ ప్రకారముగా ముమ్మారు చేసిన.... *ప్రాణాయామ మగును. వాయువును లోపల బంధించినప్పు డీ క్రింది మంత్రములను మానసికముగా ధ్యానించవలెను.

మంత్రము : ఓం భూః ఓం భువః ఓగ్ం సువః ఓం మహః ఓం జనః ఓం తపః ఓగ్ం సత్యం॥ ఓం తత్సవితుర్వ రేణ్యం భర్గో దేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్॥ ఓం ఆపో జ్యోతి రసోఽమృతం బ్రహ్మ భూర్భువ స్సువరోమ్॥

సంకల్పము : ప్రతి దైవకార్యమును ప్రారంభించుటకు ముందు- "ఆచమనము, భూతోచ్చాటనము, ప్రాణాయామము, సంకల్పము" అనునవి

---

* ప్రాణాయామము గుఱించిన ఇతర వివరములు- "యోగ- సాధన-కుండలినీ శక్తి" అను గ్రంథమునందు చూడగలరు. ప్రతులకు- "జనప్రియ పబ్లికేషన్స్, తెనాలి-522 201" వారికి Rs. 80-00లను M.O. చేయగలరు.

ద్యనేకరూప నానావిధ వ్యాధినివారణద్వారా, క్షిప్రమేవ సంపూర్ణారోగ్య, ఓజస్తేజో ప్రజ్ఞాబల సిద్ధ్యర్థం, సర్వాప మృత్యుదోష నివారణార్థం, అండజ, పిండజ, రశ్మిజాది షడ్విధ సంపూర్ణాయుర్దాయ సిద్ధ్యర్థం, ఋణ, దారిద్ర్య, శత్రు నిర్మూలనద్వారా, అఖండ యశో ధన కనక, వస్తువాహన భూషణ, భూగృహక్షేత్రారామా ద్యతులి తైశ్వర్య సంప్రాప్త్యర్థం, కల్పోక్త ప్రకారేణ యథాశక్తి, పద్మినీ ఛాయ ఉషాసమేత శ్రీ సూర్యనారాయణదేవతా పూజార్ఘ్య ప్రదక్షిణ నమస్కారా ద్యుపచారాణి కరిష్యే॥ (నీరు, అక్షతలను కలిపి "కరిష్యే" అని అరివేణములో వదలవలెను.

కలశార్చన :- ఆచమనమున కుపయోగించిన పాత్ర/గాక.... వేఱొక రాగి లేదా ఇత్తడి చెంబునకు- పసుపురాచి; గంధ, కుంకుమలను బెట్టి; అందు నీరుబోసి; ఆ నీటిలో- గంధము, పుష్పాక్షతలు, రక్తచందనము లను వైచి; ఒక తమలపాకు తీసికొని, ఈ క్రింది మంత్రము చెప్పుచూ.... ఆ నీటిని అభిమంత్రించవలెను.

మంత్రము :- ఓం ఆ కలశేషుధావతి, పవిత్రే పరిషిచ్యతే,
ఉక్థై ర్యజ్ఞేషు వర్ధతే॥

శ్లో॥ కలశస్యముఖే విష్ణుః కంఠేరుద్రః సమాశ్రితాః
మూలే తత్రస్థితో బ్రహ్మ మధ్యే మాతృగణా స్మృతాః॥
కుక్షౌతు సాగరా స్సర్వే సప్తద్వీపా వసుంధరా
ఋగ్వేదోఽథ యజుర్వేద స్సామవేదో హ్యథర్వణః॥
అంగైశ్చ సహితా స్సర్వే కలశాంబు సమాశ్రితాః
గంగే చ యమునే కృష్ణే గోదావరి సరస్వతి
నర్మదే సింధుకావేరీ జలేస్మిన్ సన్నిధిం కురు॥

ఆయాంతు శ్రీ సూర్యనారాయణ పూజార్థం మమ దురితక్షయకారకాః కలశోదకేన పూజాద్రవ్యాణి దేవ

మాత్మాసనం చ సంప్రోక్ష్య॥ (తమలపాకుతో- కలశములోని నీటిని పూజాద్రవ్యముల మీద, దేవునిమీద, తనమీద చల్లుకోవలెను.)

షోడశోపచార పూజ

యథాశక్తిగా సంభవద్రవ్యములతోటి- భక్తిగా ప్రతిమా యంత్రములను ఈ క్రింది విధముగా పూజింపవలెను.

మంత్రము - సప్తతురంగాయ విద్మహే, సహస్రకిరణాయ ధీమహి, తన్నో సూర్యః ప్రచోదయాత్॥ ఓం అం ఘృణి సూర్య ఆదిత్య ఓం॥

పద్మినీఛాయా ఉషాసమేత శ్రీ సూర్యనారాయణ స్వామినేనమః॥ సుముఖోభవ! సుప్రసన్నో భవ! మమాభి ముఖోభవ! స్థిరాసనం కురు॥ (అక్షతలను చల్లవలెను.)

శ్లో॥ పద్మాసనః పద్మకరః పద్మగర్భ సముద్యుతిః
సప్తాశ్వ రథసంస్థశ్చ, ద్విభుజస్స్యాత్సదా రవిః॥

శ్లో॥ నమః సవిత్రే జగదేక చక్షుషే, జగత్ప్రసూతిస్థితి నాశహేతవే
త్రయీమయాయ త్రిగుణాత్మధారిణే, విరించినారాయణ శంకరాత్మనే॥

1] పద్మిని ఛాయా ఉషాసమేత శ్రీ సూర్యనారాయణ స్వామినే నమః॥ ధ్యానం సమర్పయామి॥ ఓం అం ఘృణి సూర్య ఆదిత్య ఓం॥

2] పద్మినీ... ...స్వామినే నమః! ఆవాహనం సమర్ప యామి॥ ఓం ఇం ఘృణి సూర్య ఆదిత్య ఓం॥

3] పద్మినీ ...... స్వామినేనమః! రత్నసింహాసనం సమర్పయామి॥ ఓం ఈం ఘృణిసూర్య ఆదిత్య ఓం॥

4] పద్మినీ ...... స్వామినేనమః! హస్తయోః అర్ఘ్యం సమర్పయామి॥ ఓం ఉం ఘృణి సూర్య ఆదిత్య ఓం॥

5] పద్మినీ ఛాయ ఉషాసమేత శ్రీ సూర్యనారాయణ స్వామినే నమః! పాదయోః పాద్యం సమర్పయామి॥ ఓం ఉరం ఘృణి సూర్య ఆదిత్య ఓం॥

6] పద్మినీ ...... స్వామినే నమః॥ ముఖే ఆచమనీయం సమర్పయామి॥ ఓం ఋం ఘృణి సూర్య ఆదిత్య ఓం॥

7] పద్మినీ ...... స్వామినే నమః! మధుపర్కం సమర్ప యామి॥

శ్లో॥ దధిసర్పి మధుక్షీరై శ్చర్కరేణ ఫలై స్సహ
ప్రక్షాళనం ప్రకుర్వీత సూర్యదేవ నమోస్తుతే॥
పద్మినీ ...... స్వామినే నమః! పంచామృత స్నానం సమర్పయామి॥ ఓం ఋూం ఘృణి సూర్య ఆదిత్య ఓం॥ (పంచామృతములు దొరికిన వాడవచ్చును. లేకున్ననూ.... దోషము లేదు.)

8] పద్మినీ ...... స్వామినే నమః! శుద్ధోదకస్నానం సమర్పయామి॥ స్నానానంతరం ఆచమనీయం సమర్ప యామి॥ ఓం ౡం ఘృణి సూర్య ఆదిత్య ఓం॥

9] పద్మినీ ...... స్వామినే నమః॥ వస్త్రయుగ్మం సమర్ప యామి॥ ఓం ౡూం ఘృణి సూర్య ఆదిత్య ఓం॥

10] పద్మినీ ...... స్వామినే నమః॥ యజ్ఞోపవీతం సమర్ప యామి॥ వస్త్రయజ్ఞోపవీతానంతరం ఆచమనీయం సమర్పయామి॥ ఓం ఏం ఘృణి సూర్య ఆదిత్య ఓం॥

11] పద్మినీ ...... స్వామినే నమః! శ్రీగంధం సమర్ప యామి॥ ఓం ఐం ఘృణి సూర్య ఆదిత్య ఓం॥

12] పద్మినీ......, స్వామినే నమః॥ పుష్పం సమర్పయామి॥

అంగపూజ

(ఈ నామములను పుష్పాక్షతలతో పూజింపవలెను.)

ఓం భాస్కరాయ నమః। పాదౌ పూజయామి॥ ఓం మార్తాండాయ నమః। జానునీ పూజయామి॥ ఓం దివాకరాయ నమః! ఊరుం పూజయామి॥ ఓం హిరణ్యగర్భాయ నమః। గర్భం పూజయామి॥ ఓం సవిత్రే నమః! కంఠం పూజయామి॥ ఓం ఆదిత్యాయ నమః। ముఖం పూజయామి॥ ఓం కాంతిమంతాయ నమః। వక్షః పూజయామి॥ ఓం సహస్ర కిరణాయ నమః! శిరః పూజయామి॥ ఓం భానవే నమః! గుల్ఫౌ పూజయామి॥ ఓం తిమిరఘ్నాయ నమః। జంఘే పూజయామి॥ ఓం అరుణాయ నమః! కటిం పూజయామి॥ ఓం అర్కాయ నమః! హృదయం పూజయామి॥ ఓం మిత్రాయ నమః। పృష్ఠం పూజయామి॥ ఓం త్రిగుణాత్మకాయ నమః। నేత్రాన్ పూజయామి॥ ఓం ఖగాయ నమః॥ ఫాలం పూజయామి॥ ఓం సూర్యాయ నమః। సర్వాణ్యంగాని పూజయామి॥

అష్టోత్తర పూజ

అథ అష్టోత్తర శతనామార్చనం కరిష్యే॥ (ప్రతి నామమునకు ముందు "ఓం" అనియు, చివర "నమః" అనియు చేర్చి చదువుచూ, పుష్పాక్షతలతో పూజింపవలెను. తులసి, గరిక కూడా పూజకు యోగ్యములే! బిల్వపత్రములు అనగా.... మారేడు పత్రము సూర్యదేవుని పూజకు పనికిరాదు)

ఓం అరుణాయ నమః	ఆదిత్యాయ
శరణ్యాయ	ఆదిభూతాయ
కరుణారస సింధవే	అఖిలాగమవేదినే
అసమానబలాయ	అచ్యుతాయ
ఆర్తరక్షకాయ	అఖిలజ్ఞాయ 10

ఓం అనన్తాయ నమః
ఇనాయ
విశ్వరూపాయ
ఇజ్యాయ
ఇన్ద్రాయ
భానవే
ఇన్దిరా మన్దిరాప్తాయ
వన్దనీయాయ
ఈశాయ
సుప్రసన్నాయ 20
సుశీలాయ
సువర్చసే
వసుప్రదాయ
వసవే
వాసుదేవాయ
ఉజ్జ్వలాయ
ఉగ్రరూపాయ
ఊర్ధ్వగాయ
వివస్వతే
ఉద్యత్కిరణజాలాయ 30
హృషీకేశాయ
ఊర్జస్వలాయ
వీరాయ
నిర్జరాయ
జయాయ
ఊరుద్వయాభావరూపయుక్త
సారథయే

ఓం ఋషివన్ద్యాయ నమః
రుగ్ఘన్త్రే
ఋక్షచక్రచరాయ
ఋజుస్వభావచిత్తాయ 40
నిత్యస్తుత్యాయ
ౠకారమాతృకావర్ణ
రూపాయ
ఉజ్జ్వలతేజసే
ఋక్షాధినాథమిత్రాయ
పుష్కరాక్షాయ
లుప్తదన్తాయ
శాన్తాయ
కాన్తిదాయ
ఘనాయ
కనత్కనకభూషాయ 50
ఖద్యోతాయ
లూనితాఖిలదైత్యాయ
సత్యానన్దస్వరూపిణే
అపవర్గప్రదాయ
ఆర్తశరణ్యాయ
ఏకాకినే
భగవతే
సృష్టిస్థిత్యన్తకారిణే
గుణాత్మనే
ఘృణిభృతే 60

ఓం బృహతే నమః
బ్రహ్మణే
ఐశ్వర్యదాయ
శర్వాయ
హరిదశ్వాయ
శౌరయే
దశదిక్సంప్రకాశాయ
భక్తవశ్యాయ
ఓజస్కరాయ
జయినే 70
జగదానందహేతవే
జన్మమృత్యుజరావ్యాధి
వర్జితాయ
ఉచ్చస్థాన సమారూఢ
రథస్థాయ
అసురారయే
కమనీయకరాయ
అబ్జవల్లభాయ
అన్తర్బహిః ప్రకాశాయ
అచిన్త్యాయ
ఆత్మరూపిణే
అచ్యుతాయ 80
అమరేశాయ
పరస్మైజ్యోతిషే
అహస్కరాయ
రవయే
హరయే
పరమాత్మనే

ఓం తరుణాయ నమః
వరేణ్యాయ
గ్రహాణాంపతయే
భాస్కరాయ 90
ఆదిమధ్యాన్తరహితాయ
సౌఖ్యప్రదాయ
సకల జగతాంపతయే
సూర్యాయ
కవయే
నారాయణాయ
పరేశాయ
తేజోరూపాయ
శ్రీంహిరణ్యగర్భాయ
హ్రీం సంప
త్కరాయ 100
ఐం ఇష్టార్థదాయ
అనుప్రసన్నాయ
శ్రీమతే
శ్రేయసే
భక్తకోటి సౌఖ్య
ప్రదాయినే
నిఖిలాగమవేద్యాయ
నిత్యానన్దాయ
ఓం ఛాయాఉషాసమేత
శ్రీ సూర్యనారాయణ
స్వామినే నమః॥ 108

నానావిధ పరిమళ పత్ర పుష్పాక్షతాని సమర్పయామి॥ ఓం ఓం ఘృణి సూర్య ఆదిత్య ఓం॥

13] పద్మినీ ఛాయ ఉషాసమేత శ్రీ సూర్యనారాయణ స్వామినే నమః! ధూప మాఘ్రాపయామి॥ ఓం ఔం ఘృణి సూర్య ఆదిత్య ఓం॥

14] పద్మినీ .... స్వామినే నమః! దీపం దర్శయామి॥ ఓం అం ఘృణి సూర్య ఆదిత్య ఓం॥

15] పద్మినీ ..... స్వామినే నమః! నానావిధ మధుర ఫలాన్ నివేదయామి॥ ఓం ప్రాణాయ నమః! ఓం అపానాయ నమః!ఓం వ్యానాయ నమః!ఓం ఉదానాయ నమః! ఓం సమానాయ నమః! మధ్యే మధ్యే పానీయం సమర్పయామి॥ అమృతాపిధానమసి॥ ఉత్తరాపోశనం సమర్పయామి॥ హస్తౌ ప్రక్షాళయామి! పాదౌ ప్రక్షాళయామి! ఆచమనీయం సమర్పయామి॥ ఓం అః ఘృణి సూర్య ఆదిత్య ఓం॥

16] పద్మినీ ...... స్వామినే నమః! తాంబూలం సమర్పయామి॥ తాంబూల చర్వణానంతరం ఆచమనీయం సమర్పయామి॥ ఓం శ్రీం హ్రీం ఘృణి సూర్య ఆదిత్య ఓం॥

17] పద్మినీ ... స్వామినే నమః! కర్పూర నీరాజనం సమర్పయామి॥ నీరాజనానంతరం ఆచమనీయం సమర్పయామి॥

మంత్ర పుష్పమ్ :- (దోసిలియందు పుష్పములను గైకొని, నిలబడి, ఈ క్రింది మంత్రములను చదివి; ఆ పుష్పములను స్వామివారి కర్పించవలెను.)

మంత్రము :- ఓం అథాదిత్యస్యాష్ట పురుషస్య వసూనామాదిత్యానాగ్ం స్థానే స్వతేజసాభాని, రుద్రణా మాదిత్యా

నాగ్ం స్థానే స్వతేజసాభాని, ఆదిత్యానా మాదిత్యానాగ్ం స్థానే స్వతేజసాభాని. సతాగ్ం సత్యానాఙ్ వారా వతం ఏరుతాఙ్ ఆదిత్యా నాగ్ం స్థానే స్వతేజసాభాని. ఋభూణా మాదిత్యానాగ్ం స్థానే స్వతేజసాభాని. విశ్వేషాం దేవానామ్ ఆదిత్యానాగ్ంస్థానే స్వతేజసాభాని సంవత్సరస్య సవితుః ఆదిత్యస్థానే స్వతేజసాభాని. ఓం పూర్వవ స్స్వహః॥

అతనుష్వ త్రి తనుష్వ ఉద్ధమంథమ సప్తమ ఆదిత్యే చన్ద్రి వర్ణానామ్ గర్భమాదేహి యః పుమాన్ ఇతస్సిక్తగ్ం సూర్య గతమ్ చన్ద్రమసే రసంకృధి వారాదఞ్జ నయాగ్రేగ్నిమ్ య ఏకో రుద్ర ఉచ్యతే అసంఖ్యాతా స్సహస్రాణి స్మర్యతే న చ దృశ్యతే॥

భాస్కరాయ విద్మహే మహాద్యుతి కరాయ ధీమహి తన్నో ఆదిత్యః ప్రచోదయాత్॥ పద్మినీ ఛాయ ఉషాసమేత శ్రీసూర్యనారాయణస్వామినే నమః। సువర్ణ దివ్య మన్త్రి పుష్పం సమర్పయామి॥

శ్లో॥ యానికాని చ పాపాని జన్మాంతర కృతాని చ
తానితాని ప్రణశ్యంతి ప్రదక్షిణ పదేపదే॥
పాపోఽహం పాపకర్మాహం పాపాత్మా పాపసంభవః
త్రాహిమాన్ కృపయాదేవ శరణాగత వత్సల॥
అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మమ
తస్మాత్ కారుణ్య భావేన రక్షరక్ష దివాకర॥
పద్మినీ . . . స్వామినే నమః। ఆత్మప్రదక్షిణ నమస్కారం సమర్పయామి॥

శ్రీ సూర్యనారాయణస్వామినేనమః। ఛత్రం ధారయామి! చామరం వీజయామి! నృత్యం దర్శయామి! గీతం శ్రావయామి! అశ్వానారోహయామి! గజానారోహయామి! సమస్త రాజోప

చార, శక్త్యుపచార, దలోప్తప్రకార పూజాం సమర్పయామి॥

శ్లో॥ యస్యస్మృత్యా చ నామోక్త్యా తపః పూజాక్రియాదిషు
న్యూనం సంపూర్ణతాం యాంతి సద్యోవందే ప్రభాకర॥

అనేన ధ్యానావాహనాది షోడశోపచార పూజనేన భగవాన్ సర్వాత్మకః ఏతత్ఫలం పద్మినీఛాయా ఉషాసమేత శ్రీ సూర్యనారాయణ దేవతార్పణమస్తు॥

ఓం తత్సత్ బ్రహ్మార్పణమస్తు॥

సూర్య మంత్ర జపము

శ్రీ సూర్యదేవుని మహామంత్రములలో ముఖ్యమైనవి మూడు గలవు. అవి- 1] అష్టాక్షరీ మంత్రము, 2] నవాక్షరీ మంత్రము, 3] దశాక్షరీ మంత్రము! ఇవి సాధకులకు ఇహ ఆముష్మిక సుఖములను ప్రసాదించుటలో సమర్థవంతములై యున్నవి. ఇందే మంత్రమునైనను- యోగ్యకాలమునందు గురూపదేశమునొంది, ప్రతి దినము యథాశక్తిగా జపించవలసి యున్నది. పూజ పూర్తి యగు పిదప; తిరిగి ఆచమనము గావించి, ప్రాణాయామము చేసి, సంకల్పము చెప్పుకొనవలెను. సంకల్పము చివరలో-
"శ్రీ సూర్యనారాయణ దేవతా ముద్దిశ్య శ్రీ సూర్యనారాయణ దేవతా ప్రీత్యర్థం మమ ఇహ జన్మని జన్మాంతరేషు సంపాదిత సకలపాప పరిహారార్థం ఆయు ర్వర్చో యశో బలాభివృద్ధి పూర్వక అతులిత అఖండైశ్వర్య సుఖశాంతి సమృద్ధ్యర్థం శ్రీసూర్యనారాయణ మహామంత్ర జపం కరిష్యే॥"
అని చెప్పి, నీటిని- పళ్ళెరములో వదలవలెను.

1] అష్టాక్షరీ మంత్రము

అస్య శ్రీ సౌర అష్టాక్షరీ మహామంత్రస్య, బ్రహ్మ ఋషిః। గాయత్రీ ఛందః। శ్రీసవితా దేవతా। ఘృణిరితి బీజం। సూర్య ఇతి శక్తిః। ఆదిత్య ఇతి కీలకం। మమాభీష్టసిద్ధ్యర్థే జపే వినియోగః॥

అంగన్యాస-కరన్యాసములు

ఓం సత్య తేజో జ్వాలామణే హుంఫట్ స్వాహా॥
అంగుష్ఠాభ్యాం నమః! —హృదయాయ నమః॥
ఓం బ్రహ్మ తేజో జ్వాలామణే హుంఫట్ స్వాహా॥
తర్జనీభ్యాం నమః! —శిరసే స్వాహా॥
ఓం విష్ణు తేజో జ్వాలామణే హుంఫట్ స్వాహా॥
మధ్యమాభ్యాం నమః! —శిఖాయై వషట్॥
ఓం రుద్ర తేజో జ్వాలామణే హుంఫట్ స్వాహా॥
అనామికాభ్యాం నమః —కవచాయహుం॥
ఓం అగ్ని తేజో జ్వాలామణే హుంఫట్ స్వాహా॥
కనిష్ఠికాభ్యాం నమః! —నేత్రత్రయాయ వౌషట్॥
ఓం సర్వ తేజో జ్వాలామణే హుంఫట్ స్వాహా॥ కరతల కర
పృష్ఠాభ్యాం నమః! —అస్త్రాయఫట్॥
ఓం భూర్భువ స్సువరో మితి దిగ్బంధః॥

ధ్యానము

శ్లో॥ రక్తాబ్జ యుగ్మాభయ దానహస్తం కేయూర హారాంగద కుండలాఢ్యం
మాణిక్య మౌళిం దిననాథ మీడే బంధూక కాంతిం విలస త్త్రినేత్రమ్॥

పంచ పూజలు

లం పృథ్వీతత్వాత్మనే సవిత్రే నమః! గంధం పరికల్పయామి॥
హం ఆకాశ " " పుష్పం "
యం వాయు " " ధూపం "
రం తేజో " " దీపం "
వం అమృత " " అమృతనైవేద్యం "
సం సర్వ " " సర్వోపచారాన్ "

గురు ధ్యానము

శ్లో॥ గురు ర్బ్రహ్మా గురు ర్విష్ణు ర్గురుర్దేవో మహేశ్వరః
గురు స్సాక్షా త్పరబ్రహ్మా తస్మైః శ్రీ గురవే నమః॥

శ్లో॥ నారాయణ సమారంభాం వ్యాసశంకర మధ్యమాం
అస్మ దాచార్య పర్యంతాం వందే గురు పరంపరా ॥

ఓం హ్రీం గుం. అస్మద్గురు పరమగురు పరాపర గురుదేవతాభ్యో నమః॥

మహామంత్రము :- ఓం ఘృణి సూర్య ఆదిత్యోం॥

ప్రతిదినము పై మంత్రమును- 1008 తగ్గకుండా జపము చేయుట మంచిది. జపానంతరము సందు- తిరిగి పంచపూజలు చేసి, స్వాహా ను ఆచరింపవలెను. తదుపరి "ఏతత్ఫలం శ్రీ సూర్యనారాయణ దేవతార్పణమస్తు" అని నీటిని పళ్ళెరములో వదలి, నమస్కరింపవలెను.

2] నవాక్షరీ మంత్రము

మొదటి మంత్రమును చెప్పిన విధముగానే ప్రారంభించి లో- సంకల్పము గావించి ప్రారంభించవలెను.

అస్య శ్రీ సౌర నవాక్షరీ మహామంత్రస్య- బ్రహ్మా ఋషిః- గాయత్రీ ఛందః- శ్రీసవితా దేవతా- ఖం బీజం- స్వాహా శక్తిః- ఖోల్కాయ కీలకం- మమ సర్వాభీష్ట సిద్ధ్యర్థే జపే వినియోగః॥

అంగన్యాస-కరన్యాసములు

ఓం సూక్ష్మరూపాయ స్వాహా॥ అంగుష్ఠాభ్యాం నమః!
— హృదయాయ నమః॥

ఓం సూక్ష్మకాలాయ స్వాహా॥ తర్జనీభ్యాం నమః!
— శిరసే స్వాహా॥

ఓం సూక్ష్మబలాయ స్వాహా! మధ్యమాభ్యాం నమః!
- శిఖాయై వషట్॥

ఓం సూక్ష్మబలాయ స్వాహా॥ అనామికాభ్యాం నమః! కవచాయ హుం

ఓం సూక్ష్మాకారాయ స్వాహా॥ కనిష్ఠికాభ్యాం నమః! నేత్రత్రయాయ వౌషట్

ఓం సూక్ష్మరూపాయ స్వాహా॥ కరతల కరపృష్ఠాభ్యాం నమః అస్త్రాయ ఫట్

ఓం భూర్భువ స్సువరో మితి దిగ్బంధః॥

ధ్యానము

శ్లో॥ రక్త పద్మద్వయుం హస్తై ర్బిభ్రతం వరదాభయే

బంధూకాభం త్రినేత్రం చ రవిం ధ్యాయే త్సుభూషితమ్

పిమ్మట పంచపూజలు, గురుధ్యానము చేయవలెను

మహామంత్రము :- ఓం హ్రాం ఖం ఖః ఖో ల్కాయ స్వాహా॥

పై మంత్రమును- యథాశక్తిగా జపము గావించిన పిదప,... పూజలు జరిపి, పునఃన్యాసము గావించి, "ఏతత్ఫలం సవితా దే తార్పణమస్తు" అని ధారాగ్రత్తము చేయవలెను.

3] దశాక్షరి మంత్రము

(ప్రారంభములో పూర్వప్రకారముగా సంకల్పము చేయవలెను.)

అస్యశ్రీ సౌర దశాక్షరి మహామంత్రస్య- దేవభాగ ఋషిః- గాయత్రీ ఛందః- శ్రీ సూర్యనారాయణో దేవతా. హ్రాం బీజం- శ్రీం శక్తిః- ఘృణిరితి కీలకం- మమాభీష్ట సిద్ధ్యర్థే జపే వినియోగః॥

అంగన్యాస-కరన్యాసములు

హ్రీం ఓం శ్రీం అంగుష్ఠాభ్యాం నమః! హృదయాయ నమః॥
హ్రీం ఘృం శ్రీం తర్జనీభ్యాం నమః! శిరసే స్వాహా॥
హ్రీం ణిం శ్రీం మధ్యమాభ్యాం నమః! శిఖాయై వషట్॥
హ్రీం సూం శ్రీం అనామికాభ్యాం నమః! కవచాయ హుం॥

హ్రూం రవ్యై శ్రీం కనిష్ఠికాభ్యాం నమః।
నేత్రత్రయాయ వౌషట్॥
హ్రైం ఆదిత్య శ్రీం కరతల కరపృష్ఠాభ్యాం నమః!
అస్త్రాయఫట్॥
ఓం భూర్భువ స్సువరో మితి దిగ్బంధః॥

ధ్యానము

శ్లో॥ శోణాంభోరుహ సంస్థితం త్రినయనం వేదత్రయీ విగ్రహం
దానాంభోజ యుగాభయాని దధతం హస్తైః ప్రవాళ ప్రభం॥
కేయూరాంగద హార కంకణ ధరం కర్ణోల్లస త్కుండలం
లోకోత్పత్తి వినాశ పాలనకరం సూర్యం గుణాబ్ధిం భజే॥

పంచపూజలు, గురుధ్యానము పూర్వప్రకారముగానే ఆచరింపవలెను.
మహామంత్రము :- ఓం హ్రీం ఘృణి సూర్య ఆదిత్య శ్రీం॥
పై మంత్రమును యథాశక్తిగా జపించి, పంచపూజలు చేసి, పునః న్యాసము గావించి "ఏతత్ఫలం శ్రీ సూర్యనారాయణ దేవతార్పణ మస్తు!" అని ధారాదత్త మొనర్పవలెను.

వివిధ సూర్య మంత్రములు

1| ఆకృష్ణేన రజసా వర్తమానో నివేశయ న్నమృతం మర్త్యం చ హిరణ్మయేన సవితా రథేనా దేవో యాతి భువనాని పశ్యన్॥ (వేదమంత్రము)
2| ఓం హ్రాం శ్రీం ఆం గ్రహాధిరాజాయ ఆదిత్యాయ స్వాహా॥
3| ఓం హ్రాం హ్రీం హ్రౌం సః సూర్యాయ నమః॥
4| ఓం హ్రీం తిగ్మరశ్మయే దినాధిపతయే నమః॥
5| ఓం ఖషోల్కాయ నమః॥
6| ఓం అం ఇం హ్రీం, శ్రీం శ్రీం, మార్తాండాయ స్వాహా॥

అర్ఘ్యప్రదానము

రక్త (ఎఱ్ఱ) చందనము, గంధము, పుష్పములు, అక్షతలు నీటిని జలముల యందు కలిపి, ఆ జలములను దోసిలి నిండుగా తీసికొని, ఈ క్రింది శ్లోకములను పఠించుచూ.. సూర్యునికి చూపించి, పూజా [illegible] సూర్యప్రతిమ యందుగాని లేదా ఒక పళ్ళెరము నందుగాని వదలవలెను. ప్రతి శ్లోకమునకు ఒకమారు అర్ఘ్య మీయవలెను.

పూర్వోక్త ఏవంగుణ విశేషణ విశిష్టాయాం శుభతిథౌ పద్మినీశాయ ఉషాసమేత శ్రీ సూర్యనారాయణ దేవతా ప్రీత్యర్థం గంధ, చందన, పుష్పాక్షత సహిత అర్ఘ్యప్రదానం కరిష్యే॥

శ్లో॥ నక్షత్రగ్రహ తారాణా మధిపో విశ్వభావనః
తేజసామపి తేజస్వీ ద్వాదశాత్మ న్నమోస్తుతే॥

మిత్ర, రవి, సూర్య, భాను, ఖగ, పూష, హిరణ్యగర్భ, మరీచి, ఆదిత్య, సవితృ, అర్క, భాస్కరేభ్యో నమః! పద్మినీశాయ ఉషాసమేత శ్రీ సూర్యనారాయణ స్వామినే నమః! ఇద మర్ఘ్యం సమర్పయామి॥

శ్లో॥ నమః పూర్వాయ గిరయే పశ్చిమే గిరయే నమః
జ్యోతి ర్గణానాం పతయే దినాధిపతయే నమః॥

మిత్ర, రవి,.... స్వామినే నమః! ఇదమర్ఘ్యం సమర్పయామి॥

శ్లో॥ జయాయ జయభద్రాయ హర్యశ్వాయ నమో నమః
నమో నమ స్సహస్రాంశో ఆదిత్యాయ నమో నమః॥

మిత్ర, రవి,...... స్వామినే నమః! ఇదమర్ఘ్యం సమర్పయామి॥

శ్లో॥ నమ ఉగ్రాయ వీరాయ సారంగాయ నమో నమః
నమః పద్మప్రబోధాయ మార్తాండాయ నమోనమః॥

మిత్ర, రవి,....స్వామినే నమః! ఇదమర్ఘ్యం సమర్పయామి॥

శ్లో॥ బ్రహ్మేశానాచ్యుతేశాయ సూర్యాయాదిత్య వర్చసే
భాస్వతే సర్వభక్షాయ రౌద్రాయ వపుషే నమః॥

మిత్ర, రవి, ...స్వామినే నమః॥ ఇదమర్ఘ్యం సమర్పయామి॥

శ్లో॥ తమోఘ్నాయ హిమఘ్నాయ శత్రుఘ్నాయామితాత్మనే
కృతఘ్నఘ్నాయ దేవాయ జ్యోతిషాం పతయే నమః॥

మిత్ర, రవి,......స్వామినే నమః! ఇదమర్ఘ్యం సమర్పయామి॥

శ్లో॥ తప్తచామీ కరాభాయ వహ్నయే విశ్వకర్మణే
నమస్తమోఽభినిఘ్నాయ రుచయే లోకసాక్షిణే॥

మిత్ర, రవి,......స్వామినే నమః! ఇదమర్ఘ్యం సమర్పయామి॥

శ్లో॥ నమస్తే రుద్రరూపాయ రసానాం పతయే నమః
అరుణాయ నమస్తేఽస్తు హరిదశ్వ నమోస్తుతే॥

మిత్ర, రవి,......స్వామినే నమః! ఇదమర్ఘ్యం సమర్పయామి॥

శ్లో॥ ఏకచక్ర రథోయస్య దివ్యః కనక భూషితః
సహస్ర కిరణో భానుః పద్మహస్తో దివాకరః॥

మిత్ర, రవి,......స్వామినే నమః! ఇదమర్ఘ్యం సమర్పయామి॥

శ్లో॥ నమస్తే దేవ దేవేశ భక్తానా మభయ ప్రద
అభయంనాశయ కాలేశ త్రయీ మూర్తి ర్నమోస్తుతే॥

మిత్ర, రవి,.... స్వామినే నమః! ఇదమర్ఘ్యం సమర్పయామి॥

శ్లో॥ దివాం పతి ర్నమస్తేఽస్తు సర్వసిద్ధి ప్రదాయక
సర్వసంపత్కర నాశార్థం గ్రహాణార్ఘ్యం నమోస్తుతే॥

మిత్ర, రవి ... స్వామినే నమః! ఇదమర్ఘ్యం సమర్పయామి॥

శ్లో॥ నమః కాలాయ దేవాయ సూర్యాయ కర్మసాక్షిణే
పాహిమాం కృపయా దేవ ప్రసీద మమ భాస్కర॥

మిత్ర, రవి ....స్వామినే నమః! ఇదమర్ఘ్యం సమర్పయామి॥

శ్లో॥ ఆదిత్యస్సవితా సూర్యః ఖగ పూషా గభస్తిమాన్
సువర్ణ సదృశో భాను ర్హిరణ్య రేతా దివాకరః॥

శ్లో॥ సంసారపీడా వ్యథితం హి మాం సదా సంరక్షభూతం
సుముఖం ప్రసీద సత్వం హి మే నాశయ పాపజాలమ్॥

శ్లో॥ వేదాశ్చ క్రతవశ్చైవ క్రమూనాం ఫలమేవ చ
యాని కృత్యాని లోకేషు సర్వఏష రవిః ప్రభుః॥

వేదములు, యజ్ఞములు, యజ్ఞములచే పొంద దగిన ఫలములు మరియు లోకమునం దాచరించు సర్వకర్మలు కూడా సూర్య స్వరూపములై యున్నవి. అట్టి కర్మస్వరూపుడైన సూర్యదేవునికి నిత్యము పది రెండు అర్ఘ్యములను భక్తితో నిచ్చువారికి- ఆ సూర్యదేవుని ప్రసాదము వలన సకల కష్టములు తొలగి, పాపములు నశించగలవు. సంసార సాగరమును దాటుటకు కావలసిన తత్వజ్ఞానము లభింపగలదు, ఆయుష్షు, ఆరోగ్యము, కీర్తి, ధనము, సుఖములు యొసగూడి, తేజోవంతులై యుండ గలరు.

ప్రదక్షిణ నమస్కారములు

ఈ క్రింది శ్లోకములను పఠింపుచూ ... ప్రతి శ్లోకమున కొక ప్రదక్షిణ మొనరించి, సాష్టాంగ నమస్కారము చేయవలెను. (కొందఱు ఒంటికాలిమీదనే ఈ ప్రదక్షిణ నమస్కారములను చేయుదురు ఇంకొందఱు యోగాసనముల యందలి కొన్ని ఆసన ప్రక్రియల ద్వారా ప్రదక్షిణ నమస్కారము నొనర్చుచుందురు. ఎట్లు చేసినను ఫలితమునం దేమియు భేద ముండదు గనుక స్థిర చిత్తులై సూర్యునికి ప్రదక్షిణ నమస్కారములను చేయవలెను।)

పూర్వోక్త ఏవంగుణ విశేషణ విశిష్టాయాం శుభతిథౌ పద్మినీ ఛాయా ఉషాసమేత శ్రీ సూర్యనారాయణ దేవతా ప్రీత్యర్థం ప్రదక్షిణ నమస్కారాన్ కరిష్యే॥

శ్లో॥ నారాయణ సమారంభాం వ్యాసశంకర మధ్యమాం
అస్మ దాచార్య పర్యంతాం వందే గురు పరంపరామ్॥
శ్లో॥ అస్మద్గురు, పరమగురు, పరాపరగురు దేవతాభ్యో
నమః। నమస్కారం సమర్పయామి॥
శ్లో॥ జన్మాంతర కృతై ర్దోషైః శరీరే మే సముద్భితాం
వ్యాధిం వినాశయ క్షిప్రం భాస్కరాయ నమోనమః॥
పద్మినీఛాయా ఉషాసమేత శ్రీసూర్యనారాయణ స్వామినేనమః
ప్రదక్షిణ నమస్కారం సమర్పయామి॥ (క్రింది ప్రతి శ్లోకమునకు చివర- పైవిధముగా "పద్మినీ ..... స్వామినే నమః" అను వాక్యమును చెప్పకొనవలెను.)
శ్లో॥ జ్వరపీడా సముద్భూత దేహపీడా నివృత్తయే
వ్యాధిం వినాశయ క్షిప్రం భాస్కరాయ నమోనమః॥
శ్లో॥ అపస్మార గదోపేత దేహపీడా నివృత్తయే
వ్యాధిం వినాశయ క్షిప్రం భాస్కరాయ నమోనమః॥
శ్లో॥ క్షయవ్యాధి సమాక్రాంత నితాంత క్లిన్న మానసః
వ్యాధిం వినాశయ క్షిప్రం భాస్కరాయ నమోనమః॥
శ్లో॥ దుష్టపీడా పరిక్షీణ శరీరవ్యాధి బాధితః
వ్యాధిం వినాశయ క్షిప్రం భాస్కరాయ నమోనమః॥
శ్లో॥ జలోదర గదాక్రాంత నిత్యం క్లిన్న మానసః
వ్యాధిం వినాశయ క్షిప్రం భాస్కరాయ నమోనమః॥
శ్లో॥ పాండురోగ సమాక్రాంత శుష్కీభూత శరీరకః
వ్యాధిం వినాశయ క్షిప్రం భాస్కరాయ నమోనమః॥
శ్లో॥ మారీమసూచి కాదీనిన్ సర్వరోగ నివృత్తయే
వ్యాధిం వినాశయ క్షిప్రం భాస్కరాయ నమోనమః॥
శ్లో॥ వ్రణ వ్యాధి మహాపీడా నితాంత క్లిన్న మానసః
వ్యాధిం వినాశయ క్షిప్రం భాస్కరాయ నమోనమః॥

శ్లో॥ వాతోష్ణ పైత్య కఫాది వ్యాధి బాధాని పీడితః
వ్యాధిం వినాశయ క్షిప్రం భాస్కరాయ నమోనమః॥

శ్లో॥ సంతాన హీన చింతాయా నితాంత క్లిష్ట మానసః
వ్యాధిం వినాశయ క్షిప్రం భాస్కరాయ నమోనమః॥

శ్లో॥ సర్వ సంపత్ప్రదానాయ సమర్థోసి దివాకర
వ్యాధిం వినాశయ క్షిప్రం భాస్కరాయ నమోనమః॥

శ్లో॥ సర్వశుభ క్రియారంభ సాధనోసి మహాతరో
వ్యాధిం వినాశయ క్షిప్రం భాస్కరాయ నమోనమః॥

శ్లో॥ బ్రహ్మ విష్ణు స్వరూపోసి సర్వ దేవ మయో హ్యపి
వ్యాధిం వినాశయ క్షిప్రం భాస్కరాయ నమోనమః॥

శ్లో॥ ఋగ్యజు స్సామ రూపోసి సర్వ శాస్త్ర మయో హ్యపి
వ్యాధిం వినాశయ క్షిప్రం భాస్కరాయ నమోనమః॥

శ్లో॥ పిశాచాది మహాభూత సదా పీడిత మానసః
వ్యాధిం వినాశయ క్షిప్రం భాస్కరాయ నమోనమః॥

శ్లో॥ బ్రహ్మరాక్షస పీడాది నివారణ శక్తిమాన్
వ్యాధిం వినాశయ క్షిప్రం భాస్కరాయ నమోనమః॥

శ్లో॥ సర్వ తీర్థ మయో హ్యత్ర అశ్వత్థ ఇతి చ స్మృతః
వ్యాధిం వినాశయ క్షిప్రం భాస్కరాయ నమోనమః॥

శ్లో॥ సర్వ ప్రయోగ జాతాయః పీడాయాః క్లిష్ట మానసః
వ్యాధిం వినాశయ క్షిప్రం భాస్కరాయ నమోనమః॥

శ్లో॥ సర్వామయ నివృత్త్యైత్వం సమర్థోసి జగదుత్తమ
వ్యాధిం వినాశయ క్షిప్రం భాస్కరాయ నమోనమః॥

శ్లో॥ దుస్స్వప్న దుర్నిమిత్తాది దోషసంఘ నివృత్తయే
వ్యాధిం వినాశయ క్షిప్రం భాస్కరాయ నమోనమః॥

శ్లో॥ మహార్ణవ నిమగ్నస్య సముద్ధరణ శక్తిమాన్
వ్యాధిం వినాశయ క్షిప్రం భాస్కరాయ నమోనమః॥

శ్లో॥ పాపానిల ప్రదగ్ధస్య శాంత్యై ద్విపుల వారిద:
వ్యాధిం వినాశయ క్షిప్రం భాస్కరాయ నమోనమః॥
శ్లో॥ గవాం కోటి ప్రదానేన యత్ఫలం లభతే జన:
వ్యాధిం వినాశయ క్షిప్రం భాస్కరాయ నమోనమః॥
శ్లో॥ సర్వ ప్రతి విధానాశ్చ సర్వ దేవాభి పూజనాత్
వ్యాధిం వినాశయ క్షిప్రం భాస్కరాయ నమోనమః॥
శ్లో॥ సుఖంగశీత్వ సౌభాగ్య సౌశీల్యాది గుణాన్వయే
వ్యాధిం వినాశయ క్షిప్రం భాస్కరాయ నమోనమః॥
శ్లో॥ హరయ మే యదస్త దిష్టం తత్సర్వ సఫలం కురు
వ్యాధిం వినాశయ క్షిప్రం భాస్కరాయ నమోనమః॥
శ్లో॥ దివాకర సమస్తుభ్యం పాపా జ్ఞాన ప్రణాశన
వ్యాధిం వినాశయ క్షిప్రం భాస్కరాయ నమోనమః॥
శ్లో॥ నారాయణ పరం జ్యోతి రాత్మా నారాయణ పర:
నారాయణ పరం బ్రహ్మ నారాయణ నమోస్తుతే॥
శ్లో॥ నారాయణ పరోదేవో ధాతా నారాయణః పర:
నారాయణ పరం ధ్యాత్వా నారాయణ నమోస్తుతే॥
శ్లో॥ నారాయణ పరంధామ ధ్యానం నారాయణః పర:
నారాయణః పరో ధర్మో నారాయణ నమోస్తుతే॥
శ్లో॥ నారాయణః పరోదేవో విద్యా నారాయణః పర:
విశ్వం నారాయణ స్సాక్షా న్నారాయణ నమోస్తుతే॥
శ్లో॥ నారాయణా ద్విధిర్జాతో జాతో న్నారాయణోద్భవ:
జాతో నారాయణా దింద్రో నారాయణ నమోస్తుతే॥
శ్లో॥ రవి ర్నారాయణ స్తేజ శ్చంద్రో నారాయణో మహః
వహ్ని ర్నారాయణ స్సాక్షా న్నారాయణ నమోస్తుతే॥
శ్లో॥ నారాయణ ఉపాస్యస్స్యాద్గురు ర్నారాయణః పర:
నారాయణః పరో బోధో నారాయణ నమోస్తుతే॥

శ్లో॥ నారాయణ ఫలం ముఖ్యం సిద్ధి ర్నారాయణః పరః
హరి ర్నారాయణ బుద్ధి నారాయణ నమోస్తుతే॥

శ్లో॥ నిగ మాగమ వేదాంత కల్యాణగుణ వారిధే
నారాయణ నమస్తేఽస్తు నరకార్ణవ తారక॥

శ్లో॥ జన్మమృత్యు జరావ్యాధి పారతంత్ర్యాదిభి స్సదా
దోషై రస్పృష్ట రూపాయ నారాయణ నమోస్తుతే॥

శ్లో॥ వేద శాస్త్రార్థ విజ్ఞాన సాధ్య భక్త్యేక గోచర
నారాయణ నమస్తేఽస్తు మాముద్ధర భవార్ణవాత్॥

శ్లో॥ నిత్యానంద మహోదార పరాత్పర జగత్పతే
నారాయణ నమస్తేఽస్తు మోక్షసామ్రాజ్య దాయినే॥

శ్లో॥ ఆ బ్రహ్మ స్తంభ పర్యంతం అఖిలాత్మ మహాశ్రయ
సర్వభూతాత్మ భూతాత్మన్ నారాయణ నమోస్తుతే॥

శ్లో॥ పాలితాశేష లోకాయ పుణ్య శ్రవణ కీర్తన
నారాయణ నమస్తేఽస్తు ప్రళయోదక శాయినే॥

శ్లో॥ నిరస్త సర్వ దోషాయ భక్త్యాది గుణదాయినే
నారాయణ నమస్తేఽస్తు త్వాం వినా నహి మే గతిం॥

శ్లో॥ ధర్మార్థ కామ మోక్షాఖ్య పురుషార్థ ప్రదాయినే
నారాయణ నమస్తేఽస్తు పునస్తేఽస్తు నమోనమః॥

శ్లో॥ ఆదిత్య స్సవితా సూర్యః ఖగః పూషా గభస్తిమాన్
సువర్ణ స్తపనో భాను హిరణ్య రేతా దివాకర॥

శ్లో॥ హరిదశ్వ స్సహస్రార్చి స్సప్త సప్తి ర్మరీచిమాన్
తిమిరో న్మథనశ్శంభు స్త్వష్టా మార్తాండ అంశుమాన్॥

శ్లో॥ హిరణ్య గర్భ శ్శిశిర స్తపనో భాస్కరో రవిః
అగ్ని గర్భోఽదితేః పుత్ర శ్శంఖ శ్శిశిర నాశన॥

శ్లో॥ వ్యోమనాథ స్తమో భేదీ ఋగ్యజు స్సామ పారగః
ఘనవృష్టి రపాం మిత్రో వింధ్య వీధి ప్లవంగమ॥

శ్లో॥ ఆతపీ మండలీ మృత్యుః పింగళ స్సర్వ తాపనః
కవి ర్విశ్వో మహాతేజా రక్త స్సర్వ భవోద్భవః॥
శ్లో॥ నక్షత్ర గ్రహ తారాణా మధిపో విశ్వభావనః
తేజసామపి తేజస్వీ ద్వాదశాత్మ న్నమోస్తుతే॥
శ్లో॥ నమః పూర్వాయ గిరయే పశ్చిమే గిరయే నమః
జ్యోతిర్గణానాం పతయే దినాధిపతయే నమః॥
శ్లో॥ జయాయ జయభద్రాయ హర్యశ్వాయ నమోనమః
నమోనమ స్సహస్రాంశో ఆదిత్యాయ నమోనమః॥
శ్లో॥ నమ ఉగ్రాయ వీరాయ సారంగాయ నమోనమః
నమః పద్మప్రబోధాయ మార్తాండాయ నమోనమః॥
శ్లో॥ బ్రహ్మేశా నాచ్యుతేశాయ సూర్యా యాదిత్య వర్చసే
భాస్వతే సర్వ భక్షాయ రౌద్రాయ వపుషే నమః॥
శ్లో॥ ఏతానేవ పునర్వారం పఠిత్వా చ ప్రదక్షిణం
కుర్యాచ్ఛ్రద్ధా భక్తి సహితో హ్యష్టోత్తర శతం భవేత్॥

ఈ ప్రకారముగా సూర్య భగవానునికి ప్రదక్షిణ నమస్కారములను భక్తి సమేతముగా రెండుమారులు (అనగా ఈ శ్లోకముల తోడనే రెండవ మారు) ఆచరించిన ఎడల ... 108 ప్రదక్షిణ నమస్కారములు కాగలవు

శ్లో॥ సర్వ వ్యాధి ప్రశమనం దీర్ఘమాయుష్య ముత్తమం
సర్వకార్య సుసాధనం లభతే నాత్ర సంశయః॥
శ్లో॥ విద్యార్థీ లభతే విద్యా పుత్రార్థీ పుత్రవా న్భవేత్
మోక్షార్థీ లభతే మోక్షం సూర్యానస్కార ప్రసాదతః॥
శ్లో॥ సర్వ కామ లభే న్మర్త్యో సూర్యోపాసన తత్పరః
ఇహలోకే సుఖం భుక్త్వా అంత్యే చ పరమం పదమ్॥

ఈ సూర్య నమస్కారములను శ్రద్ధగా ప్రతి దినము నాచరించెడు వారికి- దుర్వైద్యములైన ఏ ఔషధము చేతను కుదరని అన్ని వ్యాధులు

సైతము నశించి పోగలవు. ఆరోగ్యవంతులై, పరిపూర్ణాయుర్దాయమును బడయగలరు. "సమస్త కార్యములు, వ్యవహారములు సులభముగా నెరవేరి, అనుకూలము గలుగున"నుటలో- సందియమేమియును లేదు. మరియు విద్యను కోరినవారికి- విద్యయందు ప్రతిభ కలిగి, అఖండ పాండితీ ప్రకర్ష కలుగ గలదు. సంతానమును గోరి ఉపాసించు- వారు సత్పుత్ర సంతానవంతులు కాగలరు. మోక్షాసక్తులై ఉపాసించు వారు సూర్య దేవుని అనుగ్రహము వలన... ముక్తి లభింపగలరు. [illegible] వారికి- సమస్త కోరికలు తక్షణమే నెరవేరును [illegible] లోకమునందు- జీవితాంతము వరకు అనేక సుఖములననుభవించి, అంత్య కాలమునందు- దుర్లభమైన పరమపదమును పొందగలరు.

మానవులకు ఇహ-పరములు- రెంటియందును [illegible] "సూర్యోపాసనయే ముఖ్యమైనది. పవిత్రులైన బ్రాహ్మణ- క్షత్రియ [illegible] గాయత్రీ మంత్ర జపమునకు మూలదైవము 'సవితా' [illegible] భగవానుడై యున్నాడు. *సంధ్యా వందనమును గూర్చి [illegible] గమనించిన అందు నిగూఢమైన సూర్యోపాసన [illegible] వేదమునందలి. యరుణ పారాయణము- సూర్యుని యొక్క [illegible] వేనోళ్ళ కొనియాడినది. సూర్యగ్రహ బలమున్నట్లయినచో- 'శుభలగ్నము' అన్ని కార్యములకు శుభ ప్రదమై, పుణ్యప్రదమై యుండుట యెల్లరకు తెలిసిన విషయమే! అందువలన ... సర్వ వర్ణముల వారు, స్త్రీలు, పురుషులు గూడా ఈ 'సూర్యోపాసన'ను తప్పక ఆచరింపవలసి యున్నది.


* 'సంధ్యా వందనము'ను గురించిన పూర్తి వివరములకు '[illegible] వాస్తు పండిట్' 'బ్రహ్మశ్రీ' M. సత్యనారాయణ సిద్ధాంతిగారు వ్రాసిన... "సంధ్యా వందనము (కృష్ణ యజుర్వేదీయము)" అను గ్రంథమును చూడగలరు. ప్రతులకు:- "అన్నప్రియ పబ్లికేషన్స్, తెనాలి-[illegible] 201" వారికి- Rs. 15-00లు M.O. చేయగలరు.

త్రిచ విధానము

వేదోక్తము, సనాతనమునైన ఈ త్రిచవిధానము సూర్యారాధనము నందు బహుముఖ విశిష్టమై యున్నది. ఋగ్వేదాంతర్గతమగు సూర్య నమస్కార మంత్రములతో - సంస్కార, అభ్యాసాదులను తెలియజేయు ఈ త్రిచ విధానమును - అనేక బ్రాహ్మణులు మంత్రదీక్ష గలిగిన సౌరాధ్యయన పరులైన వేద విదులు, మాత్రమే నిర్వహించుటకు అర్హత గలిగియుందురు. ఇతరులెవ్వరైనను యోగ్యులగు వేదపండితులను విధి విధానముగా ఋత్విగ్వరణము నిర్ణీతను దక్షిణా సామగ్రులతో వారి చేత సూర్యార్చన జరిపించుకొన వచ్చును.

ఈ త్రిచ విధానము ననుసరించి ఆచరించు "సూర్యార్చన" వలన పూర్వజన్మార్జితమగు సమస్త పాపములు పారద్రోలబడి, తద్వారా సంప్రాప్తమైన అనేక కారణములచే నేర్పడినట్టి సమస్త వ్యాధులు నివారించబడగలవు. శీఘ్రముగా ఆరోగ్యవంతులు కాగలరు. మరియు ఈ వేదోక్త సౌరార్చన నొనరించువారి మనోభీష్టములు సిద్ధించగలవు. అపమృత్యువు నశించి, దీర్ఘాయుష్మంతులు కాగలరు. వంధ్యాదోషము అంతరించి, సంతానవంతులు కాగలరు. వ్యాధి పీడలు పరిహరించబడి, దివ్యారోగ్యము పొందగలరు. దరిద్రబాధలు తొలగి, సుఖజీవనులు కాగలరు. శత్రు బాధ నశించి, కార్యములయందు, వృత్తి-వ్యాపారముల యందు జయమును బడయగలరు. సంచిత, ప్రారబ్ధ, ఆగామిక దుష్కర్మ లంతరించి, జ్ఞానప్రాప్తి నందగలరు. విద్యాన సముపార్జనకు, సుబుద్ధికి, మేధ-ప్రజ్ఞా ప్రాపకమునకు; తుష్టికి, పుష్టికి, సమస్త మనోవాంఛలు తీరుటకు-ఈ 'త్రిచ విధానము'తో కూడిన 'సూర్యార్చనము' అత్యంత విశిష్టమైనది. దీనికి సాటిగలది మరొకటి లేదు. (వేదోక్తమగు 'ఆదిత్య దీక్ష' లేని వారు, సౌరాధ్యయనము గావింపనివారు ఈ త్రిచ విధాన సూర్యార్చనకు అనర్హులుగా శాస్త్రములు నిర్ణయించినవి.)

సూర్య భగవానుని పూజా యంత్రపటం



సూర్య పూజా యంత్ర చిత్రము

శ్లో॥ బిందు త్రికోణ వృత్తం చ షట్కోణం వృత్త యుగ్మకమ్।
వసుకోణం తథా వృత్తం ద్వాదశారం చతుష్టైవ చ॥
భూపుర త్రయ సంయుక్తం సూర్యయంత్రం విధీయతే॥

సూర్యదేవుని పూజాయంత్రమును నిర్మించుటకు- బంగారము, వెండి ప్రశస్తము! రాగిరేకు మధ్యమము!! ధ్యానాయగణితమునను సరిపచ్చు

విధముగా- రేకును తయారు చేయించుకొని, దాని మధ్యభాగమునందు బిందువును చిత్రీకరించి, తరువాత త్రికోణము, దాని పైభాగములో వృత్తము, అటుపిమ్మట- అష్టకోణము, దానిపైన వృత్తము, తరువాత- పదిరెండు దళములు, పిమ్మట- మూడు వరుసలు గల భూపురములను చిత్రీకరించిన.... అది "సూర్య పూజా యంత్రము"నబడును. ఈ యంత్రమునందు బీజాక్షరము ఉండదు ఇది త్రిచ విధానమునం దర్చన కుపయోగించుటకు యోగ్యమైనది.

యజమానులకు తారాబలము, చంద్రబలము అనుకూలముగా నున్న శుభప్రదమగు- తిథి, వార, నక్షత్రముల యందు- 'త్రిచ విధానము'ను ప్రారంభించుట యోగ్యము ("కృత్తిక, పూర్వఫల్గుణి, ఉత్తర ఫల్గుణి, హస్త, అనూరాధ నక్షత్రములు కూడా ప్రశస్తమైనవ"ని కొందరు ఋషుల అభిప్రాయము)! "సంక్రమణము, హస్త-ఆదివారము, పుష్యమీ-ఆదివారము, అమావాస్య-ఆదివారము, సప్తమీ-ఆదివారము" అను యోగములు విశేష యోగ్యప్రదము! సూర్యారాధన- పగటికాలమునందే నిర్వర్తించుట ముఖ్యము! ఈ విధానమును- మండలము (40 రోజులు) గానీ, అర్ధమండలము (20 రోజులు) గానీ, ద్వాదశ దినములు (12 రోజులు) గానీ జరుపవలసి వుంటుంది. కనీస పక్షము- పదిరెండు దినములుగా గుర్తించగలరు. దీక్షాకాలమునందు- ఋత్విక్కులు, యజమానులు కూడా నియమములను తప్పకుండ పాటించుట ముఖ్యము! నియమోల్లంఘనము వలన ఫలప్రాప్తి కలుగదు. "త్రికాల స్నానము, నిత్యకర్మాచరణము, శాంతము, దయ, మితభాషణము, బ్రహ్మచర్యము, ఏకభుక్తము, సాత్వికాహార సేవనము, అన్యవిషయ విసర్జన, ఏకాగ్రత, భక్తి-శ్రద్ధలు, భూతల్పము, దీపకారుణ్యము; అతిథి-అభ్యాగతుల నాదరించి, పూజించుట" అనునవి సాధారణ ముఖ్య నియమములు! ఈ దీక్షాకాలమునందు సూర్యోదయమునకు ముందే మేల్కొని, సూర్యు డుదయించునరికి- స్నానాదులను పూర్తి చేసికొని యుండుట చాల ముఖ్యము! అను యొక్క గృహము

నందలి మధ్యభాగము నందు ఈశాన్య, ఆగ్నేయ భాగముల యందు ప్రత్యేక భాగమును సూర్యార్ఘ్యము గావించుటకు ఏర్పరుచవలెను.

భూమిని- గోమయాది పవిత్ర ద్రవ్యములచే శుద్ధి గావించి, 8 లేదా 54 అంగుళములు గల సమ చతురస్ర మండలమునందు- బియ్యపు పిండిచే బిందు, త్రికోణ, షట్కోణ, వృత్తద్వయ, అష్టకోణ, వృత్త, ద్వాదశదళ, వృత్త పంచక, భూపురద్వయములు గల 'మండల యంత్రము'ను లిఖించవలెను. ఇందలి బిందువును- సింధూర వర్ణముగాను, త్రికోణమును- రక్తవర్ణము (ఎరుపు) గానూ; షట్కోణమును హరితవర్ణము (పసుపు) గాను, వృత్తద్వయములను- శ్వేత వర్ణముగాను, అష్టకోణమును- హరితవర్ణముగాను, వృత్తమును- శ్వేతవర్ణముగాను, ద్వాదశారమును- రక్తవర్ణముగాను; వృత్త ద్వయమును- శ్వేతవర్ణముగానూ, పిమ్మట వృత్తమును- సింధూర వర్ణముగానూ, తరువాతి వృత్తద్వయమును- రక్త-హరిత వర్ణములుగానూ, భూపురములను- శ్వేతవర్ణముగానూ లిఖించవలెను. ఈ మండల యంత్రము యొక్క బిందు త్రికోణముల పైభాగములో- సూర్యదేవుని పూజాయంత్రమును పెట్టి, త్రిచ విధానముచే నర్చించవలెను. ఈ మండలమునకు పశ్చిమ భాగములో- యజమానులు తూర్పుముఖముగా కూర్చుండవలెను. ఋత్విక్కులు- దక్షిణ భాగములో ఉత్తరాభిముఖులై కూర్చుండవలెను. అసక్తిగల ఇతర భక్తులు- తూర్పు భాగములో పశ్చిమాభిముఖులై యుండవలెను. దక్షిణాభిముఖముగా నెవ్వరూ కూర్చోకూడదు.

త్రిచ సంకల్పము

ప్రారంభ దినమునందు- అఘమర్షణ స్నానము గావించి, పవిత్రులై; అంతఃకరణ శుద్ధికొరకు- పంచగవ్యప్రాశన గావించిన పిమ్మట... ముందుగా సకల విఘ్న నివృత్తికొఱకై- గణపతిని పూజించి; గృహ, ద్రవ్యాదుల శుద్ధికొఱకు- పుణ్యాహవాచనము జరిపి; తరువాత .. త్రిచ విధానార్చనకొఱకై- ఆచమనము గావించి, సంకల్పమును చేయవలెను.

సంకల్పము .- ఓం అచ్యుత! ఓం కేశవాయ స్వాహా.........హరయే నమః! ఓం శ్రీ కృష్ణాయ నమః॥ ఉత్తిష్ఠంతు భూతపిశాచాః.........బ్రహ్మ కర్మ సమారభే॥ (భూశుద్ధి, భూతశుద్ధి గావించిన పిమ్మట.... ఆత్మశుద్ధికై-మున్మారు ప్రాణాయామమునుగావించవలెను). ఓం దైవీ గాయత్రీ ఛందః॥ ప్రాణాయామే వినియోగః॥ ఓం భూః, ఓం భువః .... బ్రహ్మ భూర్భువ స్సువరోమ్॥

మమ ఉపాత్త దురితక్షయ ద్వారా శ్రీ పరమేశ్వర ముద్దిస్య శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం శుభే శోభనే అభ్యుదయ ముహూర్తే శ్రీ మహా విష్ణోరాజ్ఞయ ప్రవర్త మానస్య .... విశిష్టాయాం శుభతిథౌ శ్రీమాన్ గోత్రః .... నామధేయః .... శ్రీమతః గోత్రస్య .... నామ ధేయస్య ... .. . అస్మాకం సహకుటుంబానాం క్షేమ స్థైర్య విజయాభ యాయు రారోగ్యైశ్వర్యాభి వృద్ధ్యర్థం, ధర్మార్థ కామ మోక్ష చతుర్విధ ఫల పురుషార్థ సిద్ధ్యర్థం, సంజ్ఞా ఛ్ఛాయా ఉషాసమేత శ్రీ సూర్యనారాయణ దేవతా ముద్దిస్య, శ్రీ సూర్యనారాయణ దేవతా ప్రీత్యర్థం, అదిత్య పురాణోక్త త్రిచవిధానేన హరిహర బ్రహ్మాత్మ కస్య మిత్రాది ద్వాదశ నామాత్మకస్య, అరుణాది ద్వాదశ మాసాధి పస్య, ద్వాదశావరణ సహితస్య, త్రయీమూర్తే ర్భగవతః సంజ్ఞా ఛాయా ఉషాసమేత శ్రీ సూర్యనారాయణస్య సుప్రీతి ద్వారా, మమ శరీరే వర్తమాన వర్తిష్య మాణ వాత, పిత్త, శ్లేష్మ, కపోద్భవ నానాకారణ నిమిత్త జ్వర, క్షయ, పాండు, కుష్ఠ, శూలాతిసార ధాతుక్షయ వ్రణ, ప్రమేహ, భగందరాది నానామేహ దృశ్యా దృశ్య సమస్తామయ నిదాన హేతుర్భూత దురితక్షయ ద్వారా క్షిప్రమేవ, అయురారోగ్య ఐశ్వర్య దీర్ఘాయురవా ప్తయే, ఉద్యన్న ద్యేతి త్రిచమంత్రేణ రక్తచందన మిశ్ర తిల, తండుల, యవ, దూర్వాం కుర, కుశకుసుమ జలపూరిత తామ్రపాత్రేణ పాదార్ఘ్యైః త్రిచైశ్చ త్రిరా వృత్తి న్యాసపూర్వకాఒర్ఘ్య ప్రదాన సహిత శ్రీ సూర్య నమస్కారాణి కరిష్యే॥ (అక్షతలను, నీటిని- పళ్ళెరములో వదలవలెను) తదంగ త్రిచన్యాస జపం కరిష్యే॥

త్రిచ న్యాసము :- అస్యశ్రీ త్రిచ మహామంత్రస్య। కణ్వపుత్ర। ప్రస్కణ్వ ఋషి॥ అనుష్టుప్ ఛంద॥ మిత్ర, రవి, సూర్య, భాను, ఖగ, పూష, హిరణ్యగర్భ, మరీచ, ఆదిత్య, సవితృ, అర్క, భాస్కరాదేవతా॥ ఉదాత్త స్వర॥ జ్ఞానం నేత్రం। సూర్యస్తత్వం। హ్రాం బీజం। హ్రీం శక్తి॥ క్రోం కీలకం। మమ శ్రీ సూర్యనారాయణ ప్రసాద సిద్ధ్యర్థే త్రిచ న్యాస జపే వినియోగ॥

కరన్యాసము

ఓం భూర్భువ స్వః ఓం హ్రాం ఉద్యన్నద్య మిత్రమ।— హ్రాం ఓం మిత్రాయ నమః! అంగుష్ఠాభ్యాం నమః॥

ఓం భూర్భువ స్వః ఓం హ్రీం ఆరోహన్నుత్తరాం దివం— హ్రీం ఓం రవయే నమః! తర్జనీభ్యాం నమః॥

ఓం భూర్భువ స్వః ఓం హ్రూం హృద్రోగం మమ సూర్య—హ్రూం ఓం సూర్యాయ నమః! మధ్యమాభ్యాం నమః॥

ఓం భూర్భువ స్వః ఓం హ్రైం హరిమాణం చ నాశయ — హ్రైం ఓం భానవే నమః! అనామికాభ్యాం నమః॥

ఓం భూర్భువ స్వః ఓం హ్రౌం శుకేషు మే హరిమాణం — హ్రౌం ఓం ఖగాయ నమః! కనిష్ఠికాభ్యాం నమః॥

ఓం భూర్భువ స్వః ఓం హ్రః రోపణా కాసుదధ్మసి— హ్రః ఓం పూష్ణే నమః! కరతల కర పృష్ఠాభ్యాం నమః॥

హృదయన్యాసము

ఓం భూర్భువ స్వః ఓం హ్రీం అథో హరిద్రవేషుమే —హ్రాం ఓం హిరణ్య గర్భాయ నమః! హృదయాయ నమః॥

ఓం భూర్భువ స్వః ఓం హ్రీం హరిమాణం నిదధ్మసి —హ్రీం ఓం
మరీచయే నమః! శిరసే స్వాహా॥

ఓం భూర్భువ స్వః ఓం హ్రూం ఉదగాదయ మాదిత్యః— హ్రూం ఓం
ఆదిత్యాయ నమః! శిఖాయై వషట్

ఓం భూర్భువ స్వః ఓం హ్రైం విశ్వేన సహసాసహ— హ్రైం ఓం
సవిత్రే నమః! కవచాయ హుం॥

ఓం భూర్భువ స్వః ఓం హ్రౌం ద్విషన్తం మహ్యం రంధయన్—
హ్రౌం ఓం అర్కాయ నమః! నేత్రత్రయాయ వౌషట్॥

ఓం భూర్భువ స్వః ఓం హ్రః మో అహం ద్విషతే రథం— హ్రః ఓం
భాస్కరాయ నమః! అస్త్రాయఫట్

ఓం భూర్భువ స్సువరోమితి దిగ్బంధః॥

ధ్యానము

శ్లో॥ ఉదయగిరి ముపేతం భాస్కరం పద్మ హస్తమ్।
సకల భువన నేత్రం సూత్న రత్నోప ధేయం।
తిమిర కరి మృగేంద్రం బోధకం పద్మినీ నామ్।
సురవర మభివంద్యం సుందరం విశ్వరూపమ్॥

అంగన్యాసము

ఓం భూర్భువ స్వః ఓం హ్రాం హ్రీం ఉద్యన్నద్య మిత్ర మహ ఆరోహ న్నుత్తరాం దివం— హ్రాం హ్రీం ఓం మిత్ర రవిభ్యాం నమః! ప్రకోష్ఠాభ్యాం నమః॥

ఓం భూర్భువ స్వః ఓం హ్రూం హ్రైం హృద్రోగం మమ సూర్య హరిమాణం చ నాశయ— హ్రూం హ్రైం ఓం సూర్య భానుభ్యాం నమః! మణి బంధాభ్యాం నమః॥

ఓం భూర్భువ స్వః ఓం హ్రేం హ్రః శుకేషుమే హరిమాణం రోపణా కాసుదధ్మసి— హ్రాం హ్రః ఓం ఖగ పూషాభ్యాం నమః। కూర్పరాభ్యాం నమః॥

ఓం భూర్భువ స్వః ఓం హ్రాం హ్రీం అథో హరిద్ర వేషుమే హరి మాణం నిదధ్మసి— హ్రాం హ్రీం ఓం హిరణ్యగర్భ మరీచిభ్యాం నమః। కరస్థలాభ్యాం నమః॥

ఓం భూర్భువ స్వః ఓం హ్రూం హ్రైం ఉదగాదయ మాదిత్యో విశ్వేనసహసా సహ— హ్రూం హ్రైం ఓం ఆదిత్య సవితృభ్యాం నమః! కరతల కరపృష్ఠాభ్యాం నమః॥

ఓం భూర్భువ స్వః ఓం హ్రేం హ్రః ద్విషంతం మహ్యం రంధ యన్మో అహం ద్విషతే రథమ్— హ్రాం హ్రః ఓం అర్క భాస్కరా భ్యాం నమః! అస్త్రాయఫట్॥

ఓం భూర్భువ స్సువరోమితి దిగ్బంధః॥

ధ్యానము

శ్లో॥ రక్తాంబరం రక్త వర్ణం రక్త నేత్రాబ్జ యుగ్మకమ్।
ఛాయా శక్తి సమాయుక్తం ఘృణి స్సూర్య మహం భజే॥

త్రిచవిధాన పూజ :- ఆచమ్య! ... పూర్వోక్త ఏవంగుణ విశేషణ విశిష్టాయాం శుభతిథౌ సంజ్ఞా ఛాయా ఉషాసమేత శ్రీ సూర్యనారాయణ ప్రీత్యర్థం, త్రిచ విధానేన షోడశోపచార పూజాం కరిష్యే॥ తదంగ కలశ పూజాం కరిష్యే॥ (రాగిచెంబు నిండా శుద్ధ జలమును నింపి; అందు-రక్తచందనము, రక్తాక్షతలు, పుష్పములు, గరికచిగుళ్ళు, దర్భలను వేసి; చెంబును కూడా అలంకరించి, పూజించవలెను.)

కలశపూజ

శ్లో॥ కలశస్య ముఖే విష్ణుః కంఠే రుద్ర స్సమాశ్రితః।
మూలే తత్ర స్థితో బ్రహ్మా మధ్యే మాతృ గణా స్స్మృతాః।
కుక్షౌతు సాగరా స్సర్వే సప్తద్వీపా వసుంధరా,
ఋగ్వేదోఽథ యజుర్వేద స్సామవేదో హ్యథర్వణః,
అంగైశ్చ సహితా స్సర్వే కలశాంబు సమాశ్రితాః॥

మంత్రము :- ఓం అ కలశేషు ధావతి పవిత్రే పరిషిచ్యతే। ఉక్థై ర్యజ్ఞేషు ర్ధతే॥ ఓం ఆపోవా ఇదగ్ం సర్వం విశ్వాభూతాన్యాపః ప్రాణావా ఆపః శవ ఆపోన్న మాపో౽మృత మాప స్సంమ్రాడాపో విరాడాప స్స్వరాడాప ్ఛందాగ్ స్యాపో జ్యోతీగ్ం ష్యాపో యజూగ్ ష్యాప స్సత్యమాప స్సర్వా దేవతా ఆపో భూర్భువ స్సువరాప ఓమ్॥

శ్లో॥ గంగే చ యమునే చైవ గోదావరి సరస్వతి।

నర్మదే సింధు కావేరి జలేస్మిన్ సన్నిధిం కురు॥

ఆయాంతు శ్రీ సూర్యనారాయణ దేవతా పూజార్థం మమ దురిత క్షయ కారకా, కలశోదకేన పూజాద్రవ్యాణి దేవమాత్మానం చ సంప్రోక్ష్య॥ పూజించిన కలశములోని జలములను — పూజాద్రవ్యములపైన, సూర్య యంత్రము మీద, తన శిరము (యజమానుల) పైన చల్లుకోవలెను.

ఓం హ్రాం హ్రీం హ్రూం హ్రైం హ్రౌం హ్రః ఉద్యన్నద్య మిత్ర మహః। ఆరోహ న్నుత్తరాం దివం। హృద్రోగం మమ సూర్య హరిమాణం చ నాశయ। శుకేషుమే హరిమాణం రోపణా కాసు దధ్మసి। అథో హరిద్ర వేషుమే హరిమాణం నిదధ్మసి। ఉదగాదయ మాదిత్యో విశ్వేన సహసాసహః। ద్విషంతం మహ్యం రంధయన్మో౽అహం ద్విషతే రధమ్॥ మిత్ర, రవి, సూర్య, భాను, ఖగ, పూష, హిరణ్యగర్భ, మరీ ద్యాదిత్య సవిత్రార్క భాస్కరేభ్యో నమః॥ ఓం అసునీతే పునరస్మా సుచక్షుః పునః ప్రాణ మిహనో దేహిభోగం జ్యోక్పశ్యేమ సూర్య ముచ్చరంత మనుమతే మృడ యాన స్వస్తి॥

సంజ్ఞా ఛాయా ఉషాసమేత శ్రీ సూర్యనారాయణం సాంగం సాయుధం సవాహనం సశక్తి పరివార సహితం, అస్యయంత్రే సుఖం చిరం తిష్ఠంతు — ఓం భూర్భువ స్వః స్థిరోభవ! వరదో భవ! సుముఖో భవ! అభి ముఖో భవ! సుప్రసన్నో భవ! స్థిరాసనం కురు॥ (పుష్పాక్షతలను - సూర్య యంత్రముమీద చల్లి, నమస్కరించవలెను) — షోడశోపచార పూజాం కరిష్యే॥

ధ్యానము

శ్లో॥ ధ్యాయే త్సూర్య మనంతకోటి కిరణం —తేజోమయం భాస్కరం
భక్తా నా మభయ ప్రదం దినకరం—జ్యోతిర్మయం శంకరమ్
ఆదిత్యం జగదీశ మచ్యుతమజం—త్రైలోక్యచూడామణిం
భక్తాభీష్ట వరప్రదం దినమణిం—మార్తాండ మాద్యం శుభమ్।

మిత్ర, రవి, సూర్య, భాను, ఖగ, పూష, హిరణ్యగర్భ, మరీ చ్యాదిత్య, సవిత్రార్క, భాస్కరేభ్యో నమః! సంజ్ఞా ఛాయా ఉషాసమేత శ్రీ సూర్యనారాయణ స్వామినే నమః! ధ్యానం సమర్పయామి॥ (పుష్పము లుంచి, నమస్కరించవలెను.)

ఓం హ్రాం ఉద్యన్నద్య మిత్ర మహః॥ మిత్రాయ నమః! ఆవాహనం సమర్పయామి॥
ఓం హ్రీం ఆరోహ న్నుత్తరా దివం॥ రవయే నమః! రత్నసింహాసనం సమర్పయామి॥
ఓం హ్రూం హృద్రోగం మమ సూర్య॥ సూర్యాయ నమః! పాద్యం సమర్పయామి॥
